సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
సోమవారం, 3 జూన్ 2024 పేజీలు : 4



# ఘనంగా పదేండ్ల పండుగ

**కోటి రతనాల వీణ మన తెలంగాణ జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల**



2లో..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ**

దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరేపులాడింది. జిల్లా కేంద్రంలోని నవభారత్ వద్దగల సమీకృత కలెక్టరేట్ ,మరియు జిల్లా ఎస్పీ కార్యాలయం, జిల్లా కోర్టు ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లాగ్ హెూస్టింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల ముందు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఫ్లాగ్ హెూస్టింగ్ చేశారు. అనంతరం కొత్తగూడెం పట్టణ ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా జెండాను ఆవిష్కరించి , పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కోటి రతనాల వీణ మన తెలంగాణ అంటూ ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు భాసిన అమర వీరుల త్యాగాలు మారువలేనివని , తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు.

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /అక్షరం న్యూస్**

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

2లో



**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద, తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.




- కేసముద్రంలో జోరుగా మట్టి దందా
- అక్రమార్కులకు అధికారుల అండ....?
- అరకొర పర్మిషన్లు..అడ్డగోలుగా తవ్వకాలు...?
- మట్టికి పెరిగిన భారీ డిమాండ్...?
- రాత్రి,పగలు తేడా లేకుండా మండల వ్యాప్తంగా దందా...?
- ప్రేక్షక పాత్రలో పలు శాఖల అధికారులు...?

# ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

**మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

2లో..




**మహబూబాబాద్/కేసముద్రం/అక్షరం న్యూస్:** కేసముద్రం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో అక్రమ మట్టి దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.మట్టి తవ్వకాలు కొనసాగిస్తే చెరువులు కుంటల పరిస్థితి ఆగామ్య గోచరంగా మారింది. మండల వ్యాప్తంగా అక్రమ మట్టి దందా జాతర జోరుగా సాగుతున్న అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు.అక్రమ మట్టి దందా వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోతే రాబోయే రోజుల్లో చెరువులు కుంటలకు ప్రమాదాలు తప్పవని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఆ ఊరు ఈ ఊరు అనే తేడా లేకుండా మండల వ్యాప్తంగా ఇంటి నిర్మాణానికి వెంచర్లు వేయాలనుకున్న,రోడ్ల నిర్మాణానికి,ఇటుక బట్టీలకు మట్టి కీలకంగా మారింది.దీంతో నిత్యవసర వస్తువుల జాబితాలో మట్టి ఒకటిగా చేరిపోయింది. ఈ నేపథ్యంలో మట్టి డిమాండ్కు తగ్గట్టుగా అందుబాటులో లేకపోవడంతో ఇదే అదునుగా భావిస్తున్న కొందరు బడాబాబులు,యువకులు మండల వ్యాప్తంగా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ జేబులు నిప్పుకుంటున్నారు.సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కొన్నిచోట్ల అరకొర అనుమతులు తీసుకున్న అనుమతిని మించి ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వుతూ డబ్బులు దండుకుంటున్నారు.రైతుల పొలాల్లో మట్టిని తరలించేందుకు ముందస్తుగా ఆన్లైన్ పద్ధతిలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని దాని ప్రకారం తాసిల్దార్ ఎల్ఓసి ఇస్తేనే దానిని బట్టి మైనింగ్ అధికారులు తాత్కాలిక అనుమతులు ఇస్తారు.ఒకవేళ చెరువులు కుంటలలో మట్టి తవ్వకాలు జరపాలంటే ఇరిగేషన్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాల్సిందే,కానీ కొంతమంది ప్రజాప్రతినిధులు అండదండలతో బడాబాబులు తమ సొంత గ్రామాల్లోని రైతులకు తరలిస్తున్నామని చెబుతూ వ్యాపారం చేయడం,మరికొన్ని గ్రామాలలో నేరుగా యువకులు ట్రాక్టర్ ఓనర్లు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా చెరువులు కుంటల నుండి సైతం అక్రమ మట్టిని తొవ్వుకుంటూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు.యదేచ్ఛగా మట్టి తవ్వకాలకు పాల్పడుతూ ప్రభుత్వ ప్రైవేట్ భూములలోనే కాక అడవి భూముల్లో కూడా కొంతమంది మట్టి తవ్వకాలు చేపడుతూ మట్టి దందా కొనసాగిస్తూ లక్షలు గడిస్తున్నారు.మండల వ్యాప్తంగా ఎక్కువగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి దందా జరుగుతుండడం గమనార్హం.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో వేసవికాలం కావడంతో చెరువులు కుంటల్లో నీరు లేకపోవడంతో చెరువులను,కుంటలను సైతం విడిచిపెట్టకుండా పట్టపగలే జెసిబి ట్రాక్టర్లతో అక్రమ మట్టిని తోడేస్తున్నారు.ఒక పక్క అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే

మిగతా2 లో..

# ఘనంగా పదేండ్ల పండుగ























## ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

**మెదక్ బ్యూరో, జూన్ 02(అక్షరం న్యూస్):**మంగళవారం జరిగే పార్లమెంట్ ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసినట్లు మెదక్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భం గా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ మంగళవారం ఉ.5 గం.లకు అబ్జర్వర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షం లో నిర్వహించడం జరుగుతుందని, సోమవారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరుగుతుందని, కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై ముందే శిక్షణ ఇచ్చామని అన్నారు. మెదక్, నర్సాపూర్, సిద్దిపేట్ దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను బి. వి. ఆర్. ఐ టి కాలేజ్ నర్సాపూర్ లో, సంగారెడ్డి పటాన్ చెరువు, నియోజకవర్గాలు సంబంధించి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని,పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ బీవీఆర్ఐటి ఆడిటోరియం లో ఉంటుందన్నారు.ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లా పరిధి లోని...

లి మెదక్ -14 టేబుల్స్,20 రౌండ్ లు,
లి నర్సాపూర్ 14 టేబుల్స్ -22 రౌండ్స్
లి సిద్దిపేట్ 14 టేబుల్స్ -20 రౌండ్లు,
లి దుబ్బాక -14 టేబుల్స్ 19,రౌండ్స్
లి గజ్వేల్ -15 టేబుల్స్ ,22 రౌండ్స్
లి పటాన్ చెరు- 18 టేబుల్స్ ,23 రౌండ్స్
లి సంగారెడ్డి 14 టేబుల్స్ ,21 రౌండ్స్
లి పోస్టల్ బ్యాలెట్ 18 టేబుల్స్ ,2 రౌండ్స్

మొత్తం 103 టేబుల్స్ పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మట్టి మాఫియా..

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్న మండలంలో మాత్రం మట్టి తరలించేందుకు అక్రమ దందా చేసేవారు కొత్తదారులు ఎంచుకుంటున్నారని వినికిడి.మరికొన్ని చోట్ల రైతుల భూములు సారవంతం కోసం రైతుల పేరుతో ఇతరత్రా వ్యాపారాలకు మట్టిని తరలిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా మట్టి దందాను కొనసాగిస్తున్నారు. రోజుల తరబడి అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం గమనించదగ్గ విషయం.పలు గ్రామాల్లో మట్టి తవ్వకాలు రాత్రి పగలు తేడా లేకుండా తరలిస్తున్న విషయంపై పలుమార్లు గ్రామస్తులు సంబంధిత అధికారులకు తెలియపరచిన అక్రమ మట్టి దందాలో మాత్రం ఎలాంటి మార్పు లేదని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఏది ఏమైనా రైతుల పేరుతో మట్టి వ్యాపారస్తులు జేబులు నింపుతున్నారని అనడంలో ఎలాంటి సందేహం లేదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పలు గ్రామాల్లోని చెరువులు కుంటలను సంబంధిత అధికారులు పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుందని గ్రామస్తులు చెబుతుండడం విశేషం.మరి ఇకనైనా అక్రమ మట్టి దందా చేసే వారిపై చర్యలు తీసుకొని మట్టి తవ్వే జెసిబిలను మట్టి తరలించే ట్రాక్టర్లను సీజ్ చేసి చెరువులు కుంటలకు మోక్షం కలిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.మరి అధికారులు స్పందించి చర్యలు చేపడతారా లేక చూసి చూడనట్లు వదిలేస్తారా వేచి చూడాల్సిందే మరి...

## దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం...

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ,జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో ఎల్.అలివేలు వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు , ప్రజలు , మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ జూన్ 2 (అక్షరం న్యూస్) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెల్కపల్లి మండల లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు పంచాయతీ కార్యాలయాలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఎం పి డి ఓ కార్యాలయంపై ఎంపిపి కొమ్మ మధు తహశీల్దార్ కార్యాలయంపై తహశీల్దార్ పాండు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### మన్నెంపల్లిలో..



**కరీంనగర్ తిమ్మాపూర్ జూన్ 02 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంతోమంది విద్యార్థుల అమరుల త్యాగాలతోని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని దానిని కేసీఆర్ 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని వందేళ్ల అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రాష్ట్రాలన్నింటిలో ఉన్నత స్థానంలో నిలిపిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లిఎంపీటీసీ పుప్పాల కనకయ్యలి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యూత్, విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరుల త్యాగ ఫలం**

**- బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎం.డి అసిఫ్**



**కొడకండ్ల, జూన్02(అక్షరం న్యూస్):**కొడకండ్ల బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండలపార్టీ ఉపాధ్యక్షుడు ఎం.డి అసిఫ్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరుల త్యాగ ఫలం,సకల జన సబ్బండ వర్గాలు రోడ్డు మీదికి వచ్చి సమైక్య పాలకుల వివక్షకి వ్యతిరేకంగా నీళ్లు,నిధులు, నియామకాలు ఎజెండాగా పోరాడి సాధించుకున్న తెలంగాణా గత పదేళ్ళ పాటు సుస్థిరమైన సుపరిపాలన అందించి కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా ముందుకు నడిపారు,అదే స్ఫూర్తితో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు మీద దృష్టి పెట్టి ప్రజలకి మెరుగైన పాలన అందించాలని కోరుకుంటూతెలంగాణ రాష్ట్రం సాధించి 10ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరొకసారి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మెన్ పేరం రాము,ఎఫ్ఎస్ సిఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, పట్టణ అధ్యక్షుడు మసురం వెంకట నారాయణ,పాలకుర్తి నియోజక వర్గం కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య మంగ్య నాయక్,ఎండీ షన్న, సోమేశ్వర్ రావు,కిషన్నాయక్, కృష్ణ,సీనియర్ నాయకులు,యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జూన్ 2, అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి, సుల్తానాబాద్ ఇంచార్జీ జడ్జి కే. రాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ మేకల తిరుపతి రెడ్డి, సిఐ సుబ్బా రెడ్డి, సుల్తానాబాద్ , శ్రీరాంపూర్ ఎస్ ఐ లు శ్రవణ్ కుమార్, ఓంకార్ లతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్.**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూన్ 2, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ముందు చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు జాతీయ పతాకాన్ని ఎగురవేయగా,కార్యాలయ ఆవరణ లో మున్సిపల్ లో కమిషనర్ కట్ల వేణుమాధవ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పసిడ్ల మమత సంపత్ నిషాద్ రఫీక్ పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి చింతల సునీత రాజు దున్నపోతుల రాజయ్య కోఆప్షన్ సభ్యులు మెంగని రాధ శేఖర్ తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పుర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బలరాం నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/జూన్2/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో మరణించిన మృతుల కుటుంబాలను కేంద్ర మాజీ మంత్రి,మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పరామర్శించారు.కేసముద్రం గ్రామంలో మరణించిన వేముల సత్తిరెడ్డి,చిలుముల నరసమ్మ,ఉప్పరపల్లిలో భైరు పుల్లమ్మ కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న,ముదిరిగి సాంబయ్య,మాసాడి శ్రీను,రాంబాబు,వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

# ఎన్టిపిసిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







జ్యోతి నగర్ జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం రామగుండం మరియఎన్టిపిసి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పర్మనెంట్ టౌన్షిప్ లోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు జెండా ఎగురవేసిన తరువాత జాతీయ గీతం మరియు తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో రామగుండం ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టుల భాగస్వామిగా ఉందన్నారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి విద్యుత్ ఎంతో అవసరం అని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు రాష్ట్రానికి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యుడుబాబర్ సలీం పాషా, జిఎంలు, హెచ్ఓహెచ్ఆర్, విజయ్ కుమార్ సిద్ధార్థ యూనియన్ నాయకులు కృష్ణయ్య అధికారుల సంఘం అధ్యక్షుడు నాయుడు శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నేతలు మహేందర్ నవీన్ క్లబ్ కార్యదర్శి ఏ రాజ నరసయ్య ప్రతినిధులు, పలువురు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టరేట్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ బ్యూరో, జూన్ 02(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ రాజ్ ను పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.

అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు....తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ, తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ బాలస్వామి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పీ మహేందర్ డీఎస్పీ, రాజేష్ , ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్...రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ రాహుల్ రాజ్, తదితరులు



పూల మాలలు వేసి అమర వీరులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పదో వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళు లర్పించారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్%డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక సారథి, కళాకారులు ఆటా పాటలతో అలరించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం





**జ్యోతి నగర్ జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ల

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజీ) రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో , జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపినారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ఎంతోమంది మేధావుల, ఉద్యమకారుల పోరాటాలు, అమరవీరుల ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి రాష్ట్ర అభివృద్ధి గురించి కృషి చేస్తూ అభివృద్ధి పదంలో నడుస్తున్నామన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, రాష్ట్ర అవతరణ సందర్భంగా అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలని పోలీసులకు సీపీ సూచించారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరుల త్యాగధనుల ఫలితం ఈ ఆవిర్భవ దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగ ఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ప్రజల మన్ననలు పొందగలమని తెలిపినారు. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుని చట్ట పరిధిలో పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పనిచేయాలని అన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎస్.వి.రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ఏ ఆర్ ఏ సి పి సురేంద్ర, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ బి స్వామి ట్రాఫిక్ పెద్దపెల్లి ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ, రామగుండం సీఐ అజయ్ బాబు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజమౌళి ఆర్ ఐ ఎన్ టి ఓ రామగుండం కే మధుకర్ ఆర్ ఐ ఎన్ టి ఓ బెల్లంపల్లి సంపత్ గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ సుగుణాకర్, టాస్క్ ఫోర్స్ ఎస్సై లచ్చున్న నీలువ ఎస్సై బి శ్యామ్ పటేల్ శ్రీరాంపూర్ ఎస్సై ఎం సంతోష్ సంధ్య సిపిఓ సూపర్డెంట్ ఎం తిరుపతి ఏ ఎస్ ఐ సుల్తానాబాద్ టి లక్ష్మణ్ ఏ ఆర్ ఎస్ ఐ కార్ బెల్లంపల్లి, ఎం విద్యాసాగర్ సీనియర్ అసిస్టెంట్ సిపిఓ రామగుండం సిహెచ్ పవన్ రాజ్ జూనియర్ అసిస్టెంట్ సిపిఓ రామగుండం రజిత జూనియర్ అసిస్టెంట్ సిపిఓ రామగుండం, ఎన్ రమేష్ హెడ్ కానిస్టేబుల్ ఫింగర్ప్రింట్ పెద్దపల్లి ఎం సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ రాముని ట్రాఫిక్ ఇన్ సుధాకర్ హెడ్ కానిస్టేబుల్ పుత్కపల్లి పిఎస్ సిహెచ్ వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ రామగుండం పిఎస్ ఎం రవి హెడ్ కానిస్టేబుల్ స్పెషల్ బ్రాంచ్ రామగుండం అలీబిన్ సాలె స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం, రిజ్వాన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం ఇన్ అంజయ్య హెడ్ కానిస్టేబుల్ సి ఎ ఆర్ రామగుండం ఎస్ శంకర్ హెడ్ కానిస్టేబుల్ సి ఏ ఆర్ రామగుండం ఎస్ సంజీవరావు సి ఏ ఆర్ బెల్లంపల్లి, కే రాము హెడ్ కానిస్టేబుల్ ఐటికో రామగుండం బి రాజేంద్ర హెడ్ కానిస్టేబుల్ ఐ టి అండ్ సి రామగుండం ఎన్ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ పిసిఆర్ రామగుండం కే సంపత్ కానిస్టేబుల్ కుమార్ టాస్క్ ఫోర్స్, ఈ సురేష్ కానిస్టేబుల్ మంచిర్యాల్ ట్రాఫిక్ పిఎస్ జె రమేష్ కానిస్టేబుల్ కమాన్పూర్ పిఎస్ డి ప్రవీణ్ కుమార్ కానిస్టేబుల్ సి ఏ ఆర్ రామగుండం టి కొమురయ్య సి ఏ ఆర్ బెల్లంపల్లి బి రాజేందర్ కానిస్టేబుల్ సి ఏ ఆర్ బెల్లంపల్లి ఎస్ తిరుపతి కానిస్టేబుల్ సి ఏ ఆర్ బెల్లంపల్లి కే తిరుపతి సిసిఆర్బి రామగుండం ఎన్ శ్రీనివాస్ సిసిఆర్బి రామగుండం ఎం సంజీవ్ యాదవ్ సైబర్ క్రైమ్ రామగుండం కానిస్టేబుల్ కోటపల్లి పిఎస్ ఎం భరత్ కానిస్టేబుల్ మంచిర్యాల్ పిఎస్ కే సునీల్ కానిస్టేబుల్ దండేపల్లి పిఎస్ డి బ్రహ్మచారి హోంగార్డు రామగుండం సిహెచ్ సహదేవులయ్య హోంగార్డ్ రామగుండం లకు సిపి గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది

లిపోలీస్ సేవా పతకంలి పొందిన కాంపెల్లి లింగయ్య ఏ ఆర్ ఎస్ ఐ సి ఆర్ రామగుండం, నీరటి రామరాజు ఏఎస్ఐ ట్రాఫిక్ మంచిర్యాల్, మామిడి రాజన్న ఏఎస్ఐ తాళ్ల గురజాల, నేరెళ్ల వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్ ట్రాఫిక్ రామగుండం మహమ్మద్ ఇఫ్తాఉర్ల్వమ్మద్ హెడ్ కానిస్టేబుల్ లక్షేడ్ పెట్, నాయక్ అజ్మీర గంగయ్య హెడ్ కానిస్టేబుల్ దండేపల్లి, లిఉత్తమ సేవా పతకంలి పొందిన ఏ ఆకుల సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్ సిసిఎస్ మంచిర్యాల్ మరియు లిమహోన్నత సేవ పతకంలి పొందిన ఏ శారద %ౌూంఅ% గోదావరిఖని టూ టౌన్ గార్లకు రామగుండం పోలీస్ కమిషనర్ గారి చేతుల మీదుగా మెడల్స్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పర్సనల్ డిసిపి అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ జెసిపి రాఘవేంద్రరావు గోదావరిఖని రమేష్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు ప్రతాప్, సురేందర్, ఏవో అశోక్ కుమార్, సిఐలు ఇన్స్పెక్టర్లు ఆర్ఐ లు, సూపరిండెంట్ లు ఆర్ఎస్ ఎస్ఐ లు,ఎస్సైలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది .

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 2:** మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మేకల వరలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురం యుగేందర్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్ యాదవ్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ డి. నరేష్, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, ఎవో శ్రీనివాస్ రెడ్డి, ఎఇవో కళ్యాణి, ప్రత్యేక అధికారులు ఎం.దీపక్ కుమార్, అశోక్ రెడ్డి, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమ లపాటి రవిందర్, వైస్



చైర్మన్ మూడు ధర్మ, ఇంచార్జీ సిఈవో ప్రశాంత్, కావటి భాస్కర్, ఎంపిటీసీలు పేర్నె ఉషరవి,అల్లిబిల్లి కృష్ణ, గుగులోతు రేణాకొంరెల్లి, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, కవిత, శివాజీ, సందీప్,విజయ్, నాయకులు మేకల నరేందర్, గాదె మహేం దర్ రెడ్డి, కడారి రవి, బోనాసి క్రాంతికుమార్, కడారి చిన్ననాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ స్కూల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జూన్ 2, అక్షరం న్యూస్:** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రస్తుత తెలంగాణ రాష్ట్రమని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు కమలాకర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండావిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.పాఠశాల ఇంచార్జ్ కరస్పాండెంట్ ఫాదర్ జోసెఫ్ సిబందితో పాటు ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అంజూరాణీ, జే స్వప్న, ప్రతిభ,స్వప్న,సంధ్య,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్,రాకేష్, మాలిక్,సంపత్, రోహిత్ ,రాము,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బాద్/కేసముద్రం/జూన్ 2/అక్షరం న్యూస్:** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో 25 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం కలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఒకరినొకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు కేతిరెడ్డి సమ్మిరెడ్డి,చాణక్య రెడ్డి మరియు ప్రస్తుత పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని తమ చిన్ననాటి ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోళ్ళ సురేష్ యాదవ్,లెక్కల సుధాకర్ రెడ్డి,తుమ్మ అనిల్,లక్కాకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

## వాడవాడల ఎగిరిన మువ్వెన్నెల జాతీయ జెండా

**మెదక్ బ్యూరో, శివ్వంపేట, జూన్02(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడవాడల మువ్వెన్నెల జెండాలను ఎగరేస్తూ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ముందు



ఎంపీపీ కల్లూరి హరికృష్ణ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ శ్రీనివాస్ చారి జాతీయ జెండాను ఎగురవేశారు. పీఏసీఎస్ బ్యాంకు ముందు పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి మువ్వెన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ మహిపాల్ రెడ్డి త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ సాయిసౌమ్య, ఎంఆర్సీ ముందు ఎంఈఓ బుచ్చనాయక్, గ్రంథాలయం ముందు లైబ్రేరియన్ అరుణ, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి రమాదేవి త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించడం జరిగినది.ఈసందర్భంగా ఎస్ఐ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనకు దక్కాల్సిన హక్కులు, సమానత్వం దక్కలేదని, ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని ఆయన అన్నారు. సాధించుకున్న తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలకు మరింతగా సేవలందిద్దామని ఆయన సూచించారు. ప్రజలందరి సహకారంతో తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా నిలబెట్టగలిగామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఉప తహసీల్దార్ షఫీయోద్దిన్, ఎంపీడీఓ నాగేశ్వర్, గిర్థవర్లు కిషన్, సునీల్, సొసైటీ బ్యాంకు వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సీఈఓ మధు, డైరెక్టర్లు యాదగౌడ్, సునీత బిక్షపతి రెడ్డి, బల్వంత రెడ్డి, అంజిరెడ్డి, వీరాస్వామి, ఎంపీటీసీలు నువ్వుల దశరథ, గుగులోత్ గోవింద్, ఏఎస్ఐలు శ్రీనివాస్, అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సాయిలు, వెంకటస్వామి, దేవయ్య, తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జీవన్, మంద స్వామి, నాయకులు బాసంపల్లి రామగౌడ్, వంజరి కొండల్, పైనం యాదగిరి, రాజీపేట నర్సిములు, హర్జనాయక్,తదితరులు పాల్గొన్నారు.